RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
ఫిబ్రవరి : 08 గురువారం సంపుటి : 28 సంచిక : 29



..2వ పేజీలో

## అక్రమంగా మద్యం అమ్మితే కఠిన చర్యలు

# ట్యాంకర్ బిల్లుల రచ్చ

- ఎవరు మంజూరు చేయించాలి?
- మంత్రి నా....! ఇంచార్జినా...?
- తలబొప్పి కట్టిస్తున్న వైనం

అగ్ని న్యూస్ ప్రతినిధి, మార్కాపురం

యర్రగొండపాలెం నియోజకవర్గంలో ఎక్కడచూసినా ప్రజలు నీటి కోసం అల్లాడుతున్నారు. గతంలో ట్యాంకర్ ల రూపంలో నీటినందించేవారు.ప్రస్తుత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం తో అవి కూడా లేవని ప్రజలు వాపోతున్నారు.అసలు ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో నీటి ట్యాంకర్ బిల్లులను ఎవరు మంజూరు చేయించాలి..? రెండు పర్యాయాలు ఎమ్మెల్యే గా గెలుపొంది, మంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాయకుడా?లేక నిన్నకాక మొన్న కొత్తగా వచ్చిన వైసీపీ ఇన్చార్జి తాటిపర్తి చంద్రశేఖరా అని నియోజకవర్గంలో ప్రజలు చర్చించుకుంటున్నారు.నిన్నటిదాకా ఎర్రగొండపాలెం ప్రజలు నా ప్రాణం అన్న మంత్రి సురేష్, ఇప్పుడు వారి గోడు పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉంది.నియోజకవర్గం మారిన వెంటనే ఇక్కడ ప్రజలను మర్చిపోవడం,వీరితో నాకేం పని అనుకున్నారా..? అని ప్రతి వైసీపీ కార్యకర్త చర్చించుకుంటున్నారు.నియోజకవర్గ ప్రస్తుత ఎమ్మెల్యే,మంత్రి హోదాలో ఉన్న మంత్రి సురేష్ అనుకుంటే నీటి బిల్లులు మంజూరు చేయించ లేరా, మంత్రి ఒక్కసారిగా ప్లేట్ పిరాయించాడానికి అసలు కారణమేంటి..?కారణం ఏదైనా నష్టపోయేది నియోజకవర్గ ప్రజలు కాబట్టి గత పది సంవత్సరాల నుండి మంత్రిని ఆదరించిన ప్రజలను దృష్టిలో పెట్టుకొని నీటి ట్యాంకర్ బిల్లులను మంజూరు చేస్తే ఈ ప్రాంత ప్రజల మనసులో సుస్థిర స్థానం ఏర్పరచుకుంటారు.లేకపోతే వీరి ఆక్రందనలు ఆయనకి శాపాలుగా మారక తప్పవు అని జనం చెవులు కొరుక్కుంటున్నారు.మంత్రి సహకరించక పోయినప్పటికీ ..2వ పేజీలో




## బీజేపీ విజయం కోసం కృషి చేద్దాం

- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దయాకర్ రెడ్డి



అగ్ని న్యూస్, గిద్దలూరు: వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల విజయానికి నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నారెడ్డి దయాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. గిద్దలూరు పట్టణం లో ..7వ పేజీలో

## వైసీపీని వీడి టిడిపిలో చేరిన 150 కుటుంబాలు



..7వ పేజీలో

## సీఐ రామకోటయ్య బాధ్యతలు స్వీకరణ




అగ్నిన్యూస్,కంభం : కంభం సీఐగా రామకోటయ్య బాధ్యతలు స్వీకరించారు. ఎన్నికల బదిలీల్లో భాగంగా ప్రస్తుతం కంభం సీఐగా పనిచేస్తున్న రాజేష్ కుమార్ పల్నాడు జిల్లా కు బదిలీ అయ్యారు. దర్శి సీఐగా విధులు నిర్వహిస్తున్న రామకోటయ్య కంభం కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరికీ అందు బాటులో ఉంటానని, శాంతిభద్రతల పట్ల ఎల్లప్పుడు తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

## ఎస్ఐకి అభినందనలు తెలిపిన శాసనాల




అగ్ని న్యూస్,మార్కాపురం:పట్టణ ఎస్ ఐ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్ కె అబ్దుల్ రహిమాన్ ను జిల్లా టిడిపి అధికార ప్రతినిధి శాసనాల వీరబ్రహ్మం బుధవారం మర్యాద పూర్వకంగా కలసి బొకే అందజేసి అభినందనలు తెలిపారు.పట్టణంలో తీవ్రంగా ఉన్న ట్రాఫిక్ పై దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు.

పంతులు
మెస్
యస్.యస్.నగర్, మార్కాపురం
టి.శివకేశవ
9885934854, 6281798511

# అక్రమంగా మద్యం అమ్మితే కఠిన చర్యలు

అగ్ని న్యూస్,త్రిపురాంతకం: మండలంలో అక్రమంగా మద్యం అమ్మిన, మద్యం తరలించిన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ సాంబ శివయ్య హెచ్చరించారు. మండలంలోని అన్నసముద్రం గ్రామంలో బెల్ట్ దుకాణంపై బుధవారం పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా అక్రమంగా మద్యం అమ్ముతున్న ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకొని 48 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ సాంబ శివయ్య తెలిపారు.

# ట్యాంకర్ బిల్లుల రచ్చ

నూతన ఇంచార్జి తాడిపత్రి చంద్రశేఖర్ తనవంతు కృషి చేస్తున్నారని ప్రజలు భావిస్తున్నారు.గత రెండు రోజుల నుండి విజయవాడలో మకాం వేసి నీటి ట్యాంకర్ బిల్లులు మంజూరు చేయించడానికి విశ్వ ప్రయత్నం చేస్తున్నారని చంద్రశేఖర్ అనుచరులు చెబుతున్నారు.ఈ ప్రాంత ప్రజల నీటి సమస్యను తీర్చేందుకే వచ్చాను “నేనున్నాను అధైర్య పడద్దని “ ఈ ప్రాంత ప్రజలకు భరోసా ఇస్తున్నారు.తన దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను అక్కడికక్కడే పరిష్కరిస్తూ.... సొంత నిధులను సైతం లెక్కచేయకుండా పేదల దాహం తీర్చేందుకు ఎక్కడా వెనకడుగు వేయకుండా ట్యాంకర్ల తో నీటిని తోలించాలని వైసీపీ ఇంచార్జ్ తాటిపత్రి చంద్రశేఖర్ ఆదేశాలు జారీ చేస్తున్నారు. రెండు రోజుల క్రితం దోర్నాల మండలం చింతల అగ్రహారం గ్రామంలో, అలాగే పెద్దారవీడు మండలం లోని కర్రోల గ్రామస్తులు నీటి సమస్య ఉందని రోడ్ ఎక్కిన విషయం ఆయన దృష్టికి స్టేట్ ఇరిగేషన్ డైరెక్టర్ దుగ్గెంపూడి వెంకటరెడ్డి, జడ్పిటిసి ఏరువా చలమారెడ్డి, మండల కన్వీనర్ పాలిరెడ్డి కృష్ణారెడ్డి, ఎంపీపీ బెజవాడ పెద్ద గురవయ్య తీసుకెళ్లారు.వెంటనే స్పందించిన తాడిపత్రి చంద్రశేఖర్ ట్యాంకర్ల తో నీటి సరఫరా చేయాలని దానికి అవసరమైతే నా సొంత నిధులు ఇస్తానని, మరో రెండు రోజుల్లో శాశ్వత పరిష్కారం దిశగా ఆలోచిస్తామని హామీ ఇచ్చారు.దీంతో నియోజకవర్గ ప్రజలు చంద్రశేఖర్ ఎక్కడకి వెళ్ళిన జేజేలు కొడుతున్నారు.నాయకుడంటే ఇలా ఉండాలని ఇలాంటి నాయకుడు మాప్రాంతానికి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయడం శుభపరిణామామని నియోజకవర్గ ప్రజలు అనుకుంటున్నారు.

# పత్తాలేని తుమ్మల చెరువు సచివాలయ సిబ్బంది

### - పంచాయతీ కార్యదర్శి లేకపోవడంతో ఎవరికి వారే అన్న తీరు






అగ్ని న్యూస్,తర్లుపాడు: పేరుకే గ్రామ పరిపాలన.., అభివృద్ధి ఫలాలు ప్రజలకు అందిస్తున్నామని చెప్పడమే తప్ప ఆచరణలో మాత్రం సచివాలయ ఉద్యోగులు కంటికి కనపడడం లేదు. నామమాత్రంగా ఎవరో ఇద్దరు, ముగ్గురు కార్యాలయంలో కనపడుతున్నారే తప్పా మిగిలిన అధికారులు ఎక్కడున్నారో, ఏం చేస్తున్నారో తెలియని పరిస్థితి. తుమ్మల చెరువు గ్రామ సచివాలయానికి పంచాయతీ కార్యదర్శి లేకపోవడంతో కింది స్థాయి అధికారుల పనితీరులో డొల్లతనం కనబడుతుంది. పర్య వేక్షించాల్సిన సంబంధిత అధికారులు మాత్రం తమ కార్యాలయాలకే అంటి అంటిపెట్టుకొని ఉండడంతోనే గ్రామ సచివాలయాల్లో పనిచేసే ఉద్యోగుల పనితీరు వారి ఇష్టాను రీతీగా ఉందని ఆయా పరిధిలో ఉండే ప్రజలు తెలియజేస్తున్నారు. ఉన్నతాధికారులు మాత్రం తర్లుపాడు మండలంలో ఉండే గ్రామ సచివాలయాలలో ఒక్క గ్రామ సచివాలయాన్ని కూడా సందర్శించిన పాపాన పోలేదు. గ్రామాల అభివృద్ధి దేవుడెరుగు. గ్రామాల్లో ఉండే ప్రజల సమస్యలు మాత్రం పరిష్కరించే దిశలో సచివాలయ ఉద్యోగులు కనపడకుండా ప్రజా సమస్యలను గాలికి వదిలేసారని ఆయా పరిధిలో ఉండే ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనుక ఇప్పటికైనా ఉన్నతాధికారులు చొరవ చూపి గ్రామ సచివాలయానికి సమయపాలన పాటించకుండా విధులకు హాజరుకాని అధికారులపై తగు చర్యలు తీసుకొని సక్రమంగా ప్రజల సమస్యలను పరిష్కరించే దిశగా గ్రామ సచివాలయ ఉద్యోగుల పనితీరు ఉండేలా చూడాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## రేపు శ్రీశ్రీశ్రీ జై అభయ ఆంజనేయ స్వామి



## దివ్య క్షేత్ర దశమ వార్షికోత్సవం

అగ్ని న్యూస్,మార్కాపురం: మార్కెట్ యార్డ్ వద్ద గల గుండ్లకమ్మ ప్రక్కన గల శ్రీశ్రీశ్రీ జై అభయ ఆంజనేయ స్వామి దివ్య క్షేత్రం దశమ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఉదయం 6 గంటలకు సుప్రభాత సేవతో మొదలుకొని ఏడు గంటలకు విఘ్నేశ్వర స్వామి పూజ, ఎనిమిది గంటలకు శ్రీ అభయాంజనేయ స్వామికి తమలపాకుల అర్చన, 10 గంటలకు రుద్ర హెూమం,హనుమంత హెూవం, చండీ హెూమం, మధ్యాహ్నం 12 గంటల నుండి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. శ్రీ జై అభయాంజనేయ స్వామి దివ్య క్షేత్రం మార్కెట్ యార్డ్ గుండ్లకమ్మ పక్కన మార్కాపురంగుండికా నది తీరాన పుష్కర ఘాట్ నిర్మించడం జరిగిందని వారు తెలిపారు. కావున యావన్మంది భక్తాదులు విచ్చేసి స్వామివారికి కాయ కర్పూరం సమర్పించి స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు కావాలని తెలిపారు.

## 6వ సచివాలయం పరిధిలో జగనన్న సురక్ష




అగ్ని న్యూస్,మార్కాపురం: పట్టణంలోని 6వ సచివాలయం పరిధిలోని10,11,12, వ వార్డులలో మున్సిపల్ స్కూల్ అవరణ నందు బుధవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు.ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళి కృష్ణ, డిప్యూటీ డి యం హెచ్ ఓ రాహుల్, కమిషనర్ రవీంద్ర , డి ఈ సుభాని ,కౌన్సిలర్ లు, నాయకులు ఉత్తం కుమార్ ఏఎన్ యం లు, ఆశా వర్కర్లు,సచివాలయం సిబ్బంది,వాలంటియర్ లు తదితరులు పాల్గొన్నారు.

# స్థానికులకే ఛాన్స్ ఇవ్వాలి



### - పిడతల ప్రవీణ్ కుమార్ రెడ్డి

అగ్ని న్యూస్,గిద్దలూరు: అవకాశం ఉంటే స్థానికులకే ఛాన్స్ ఇవ్వాలనీ వైయస్సార్ కాంగ్రెసు పార్టీ నాయకులు పిడతల ప్రవీణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలో వైసిపి నాయకుడు పిడతల ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్ గిద్దలూరు నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థిని స్థానికులకు కేటాయించక పోవడంపై ఆవేదన వ్యక్తం చేశారు.స్థానిక కార్యకర్తల మనోభావాలను దృష్టిలో సీఎం జగన్ కార్యకర్తలతో చర్చించిన తర్వాత అభ్యర్థిని ప్రకటించి ఉంటే ఎంతో ఆనందంగా ఉండేదని అన్నారు.ఇతర ప్రాంతాల అభ్యర్థులను గిద్దలూరు కు కేటాయించడం వల్ల పార్టీలోని కొంత కార్యకర్తలు పార్టీని వీడుతున్నారని అన్నారు.ఏది ఏమైనా సీఎం జగన్ నిర్ణయానికి కట్టుబడి ఉంటామని ఆయన విజయానికి కృషి చేస్తామని అన్నారు. అలానే మనమందరం ఈ ప్రాంత వాసులమని ఏవైనా ఇబ్బందులు ఉంటే నా దృష్టికి తీసుకువస్తే సీఎం జగన్ మోహన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరించేందుకు కృషి చేస్తానని ప్రవీణ్ కుమార్ రెడ్డి అన్నారు.స్థానిక కార్యకర్తలకు నాయకులకు తాను ఉన్నానని ఎప్పుడూ వారికి అందుబాటులో అండగా ఉంటానని కార్యకర్తలు ఆవేదన చెందవలసిన అవసరం లేదని పిడతల ప్రవీణ్ కుమార్ రెడ్డి తెలిపారు. అవకాశముంటే సీఎం మరో మారు ఆలోచించి అవకాశం ఉంటే గిద్దలూరు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిని స్థానికులకే కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమానికి పలువురు మాజీ ఎంపీపీలు సర్పంచ్ లు హాజరయ్యారు.



# క్యాన్సర్ బాధితుని ఆర్థిక సహాయం

అగ్ని న్యూస్,యర్రగొండపాలెం: మండలంలోని కొలుకుల గ్రామానికి చెందిన గజ్జలకొండ మణికంఠకి బోన్ క్యాన్సర్ కావడంతో ఆపరేషన్ నిమిత్తం 10లక్షల రూపాయలు ఖర్చు అవుతుంది అని డాక్టర్లు తెలియజేశారు. ఈ విషయము తెలుసుకున్న చైతన్య హైస్కూల్ యాజమాన్యం వారి ఆధ్వర్యంలో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు కలసి తమ వంతు సహాయంగా రూ. 27,000 లు వసూలు చేసి బాధితుడు మణికంఠ వద్దకు టీచర్స్ అందరు వెళ్లి బాధితుని పరామర్శించి రూ.27,000 లు స్వయంగా అందజేశారు. చైతన్య స్కూల్ లో 3వ తరగతి చదువుచున్న ఆబీన్ అనే విద్యార్థి ఆపదలో ఉన్న వారిని ఆదుకోవాలి అని తన కుటుంబ సభ్యుల ప్రేరణతో రూ.3,000 లు విరాళముగా అందజేశారు. ఈవిధంగా పిల్లలలో ఇప్పటినుంచే చదువుతో పాటు ఇతరుల పట్ల జాలి, దయ, కరుణ, సేవాతత్పరత కలిగించి వారిని ఇలాంటి సేవా కార్యక్రమములలో పాల్గొనెటట్లు ప్రోత్సాహిస్తున్నామని ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి టి లక్ష్మి ఈ సందర్భంగా తెలిపారు.ఈ విషయము తెలుసుకున్న చైతన్య జ్యోతి ఫ్రెండ్స్ సర్కిల్ సభ్యులు కలసి తమ వంతు సహాయంగా రూ. 5,000 లు బాధితుని అన్నగారు మహేష్ కు స్వయంగా అందజేశారు.ఈ విషయము తెలుసుకున్న హైదరాబాద్ వాస్తవ్యులు ఎస్ సేవా ఫౌండేషన్ సభ్యులు యర్రగొండపాలెం ఇంటర్మీడియట్ 1977-79 పూర్వ విద్యార్థి యం ఏ బేగ్ అతని స్నేహితులు కలసి తమ వంతు సహాయంగా రూ 7,500లు బాధితుని అన్నగారు మహేష్ కు ఫోన్ పే ద్వారా అందజేశారు. స్థానిక స్థానికేతరులెవరైనా వివిధ స్వచ్ఛంద సంస్థల వారు ఎవరైనా సహాయం చేయవలసిన వారు ఈ కింది ఫోన్ పే నెంబర్ 9959600693 ఆర్థిక సహాయం అందించాలని కుటుంబ సభ్యులు కోరారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో: అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## గ్రామీణ వైద్యులు పరిధికి లోబడి చికిత్సలు చేయాలి



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం: గ్రామీణ వైద్యులు పరిధికి లోబడి మాత్రమే చికిత్సలు చేయాలని ఐటిడిఏ డిప్యూటి డిఎంఅండ్ హెచ్ వో, యర్రగొండపాలెం ప్రభుత్వ ప్రాంతీయ వైద్యశాల సూపరింటిండెంట్ డాక్టర్ ఎం శ్రీనివాసరావు అన్నారు. సోమవారం యర్రగొండపాలెంలోని ఆర్అండ్ బి అతిధి గృహంలో గ్రామీణ వైద్యుల సమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. ప్రధమ చికిత్సలు మాత్రమే చేయాలని, పరిధికి మించి వైద్య చికిత్సలు చేయకూడదని పేర్కొన్నారు. పలు వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు.ఇంకా ప్రభుత్వ ప్రాంతీయ వైద్యశాల వైద్యాధికారి డాక్టర్ కృష్ణారెడ్డి మాట్లాడారు.అనంతరం డాక్టర్ ఎం శ్రీనివాసరావు, డాక్టర్ కృష్ణారెడ్డిలను గ్రామీణ వైద్యుల ఆధ్వర్యంలో శాలువలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్యుల సంఘం గౌరవాధ్యక్షులు షేక్ వలీసాహెబ్, అధ్యక్షులు పల్లెపోగు జాషువ, ప్రధాన కార్యదరి యు మల్లికార్జునరావు, కోశాధికారి పఠాన్ ఇస్మాయిల్ ఖాన్, కొమ్ము చిన్నబాబు, కోటా శాంసన్, తోంట్ల మస్తాన్ రెడ్డి, గురవయ్య, కోటి, కాటంరాజు, బాలకోటి, నక్కా వెంకటేశ్వర్లు, టంగుటూరి సత్యనారాయణ,సుబ్బరామయ్య, సుధాకర్, చిన్నబాబు,నరసింహామాబు, లక్ష్మయ్య, శ్రీనివాసరావు, ప్రసాద్, వెంకటేశ్వర్లు యాదవ్ రామయ్య, రాముడు, లక్ష్మణుడు, బెంజిమెన్ పాల్గొన్నారు.

## మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ను సన్మానించిన మంత్రి కారుమూరి



అగ్ని న్యూస్,మార్కాపురం: మార్కెట్ యార్డ్ డైరెక్టర్ నియమితులైన బీసీ నాయకుడు పి ఎల్ పి యాదవ్ ను, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు తనక్యాంపు కార్యాలయంలో ఘనంగా సన్మానించారు ఇంకా భవిష్యత్తులో ఉన్నతమైన పదవులు ఎదగాలని తన వంతు సహకారంగా అండగా ఉంటానని మంత్రి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మంత్రి కుమారుడు ఏలూరు పార్లమెంటు వైఎస్ఆర్పిపి అభ్యర్థి సునీల్ యాదవ్, రాష్ట్ర యాదవ జేఏసీ అసోసియేట్ చైర్మన్ బొడ్డు రమేష్ యాదవ్, రాష్ట్ర పీఏసీ చైర్మన్ గురిపర్తి శ్రీనివాస్ యాదవ్ లు ఉన్నారు.

## వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణంపై పాలక ప్రభుత్వం అబద్ధాలు చెపుతుంది

### - రౌండ్ టేబుల్ సమావేశంలో ధ్వజమెత్తిన నాయకులు




అగ్ని న్యూస్,మార్కాపురం: రాష్ట్రంలో అత్యంత ప్రాధాన్యత కలిగిన వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణంపై పాలక ప్రభుత్వం చర్యలు మంచివి కాదని, జరగని పనిని జరిగినట్లు చూపించి మళ్లీ ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారని ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షులు వి.సుదర్శన్ ధ్వజమెత్తారు. శ్రీ పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు సత్వర నిర్మాణం పూర్తి కొరకు, నిర్వాసితుల సమస్యల పరిష్కారం కోసం 1800 కోట్ల రూపాయల నిధులు విడుదల చేయాలని మరియు మార్కాపురం డివిజన్ కేంద్రంగా నూతన జిల్లా ఏర్పాటు ప్రకటన చేయాలని కోరుతూ బుధవారం ఆమ్ఆద్మీ పార్టీ కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు,ప్రజాసంఘాల నాయకులతో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సుదర్శన్ మాట్లాడుతూ వెలుగొండ ప్రాజెక్టు పూర్తి కానిదే,జాతికి అంకితం చేయనిదే ఎన్నికలకు రామని స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చెప్పిన మాట నెరవేరక పోవడంతో రానున్న సార్వత్రిక ఎన్నికలలో ప్రకాశం జిల్లా ప్రజలు తగిన బుద్ధి చెబుతారనే కారణంతో వెలుగొండ ప్రాజెక్టు పూర్తి కానిదే ప్రారంభిస్తామని కపట నాటకాలు వేస్తున్నారని ధ్వజమెత్తారు ప్రకాశం జిల్లా నుండి ప్రాతినిధ్యం వహించిన ఇద్దరు మంత్రులు, ఎమ్మెల్యేలు వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణానికి సరిపడా నిధులు రాబట్టలేక పోయారని విమర్శించారు. పశ్చిమ ప్రకాశంలోని ఎమ్మెల్యేల చేతకాని తనమే మార్కాపురం జిల్లా ఏర్పాటు కాలేదని దుయ్యబట్టారు. సిపిఐ జిల్లా నాయకులు అందే నాసరయ్య,సిపిఐ(ఎం) జిల్లా నాయకులు డి.సోమయ్యలు మాట్లాడుతూ వెలుగొండ ప్రాజెక్టుపై చిత్తశుద్ధి లేదని ప్రజలను మభ్యపెడుతూ కాలయాపన చేస్తున్నారని, అందుకు నిదర్శనమే గత బడ్జెట్లో 101 కోట్ల రూపాయలు నిధులు విడుదల చేయడమన్నారు. సర్వం కోల్పోయిన నిర్వాసితుల సమస్యలు పరిష్కారం చేయకుండా పూర్తికాని ప్రాజెక్టును ఏ విధంగా ప్రారంభిస్తారని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. నిజంగా ప్రాజెక్టు పూర్తయితే అఖిలపక్ష పార్టీల నాయకులను తీసుకుపోయి చూపించాలని కోరారు. ఇక ప్రభుత్వానికి రోజుల దగ్గర పడ్డాయని ప్రజలు తగిన బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని, మార్కాపురం జిల్లా ఏర్పాటుతో పాటు వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణంపై మీన మేషాలు లెక్కించవద్దని హెచ్చరించారు. జనసేన పార్టీ నాయకులు ఎం.వి. సురేష్, బిజెపి పార్టీ ఇన్చార్జి పి.వి.కృష్ణారావు, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకురాలు రెహానా బేగం, జి.బాల నాగయ్యలు మాట్లాడుతూ కేవలం మిగులు జలాల మీదనే వేలకోట్ల రూపాయలతో నిర్మిస్తున్న వెలుగొండ ప్రాజెక్టుకు నికర జలాలం ఏర్పాటు చేస్తేనే ప్రాజెక్టు ఉద్దేశం నెరవేరుతుందని అన్నారు. పక్క రాష్ట్రాలతో ఉన్న కృష్ణానది పరివాహక ప్రాంత సమస్యలు ఉన్నాయని, వాటిని పరిష్కారం చేసి మిగులు జలాలు కాకుండా నికర జలాలు కేటాయించాలని, నిర్వాసితుల సమస్యలు పరిష్కారం చేసిన తర్వాతనే ప్రాజెక్టు ప్రారంభించాలని,మార్కాపురం కేంద్రంగా నూతన జిల్లా ఏర్పాటుపై ప్రకటన చేయాలని, ప్రకాశం జిల్లాను వెనుకబడిన జిల్లాగా ప్రకటిస్తూ అభివృద్ధికి పదివేల కోట్లు నిధులు మంజూరు చేయాలని, రానున్న వేసవి కాలం దృష్ట్యా జిల్లాలో త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని, వెంటనే దొనకొండ పారిశ్రామిక కారిడార్ ఏర్పాటు చేయాలని, పాల్గొన్నవక్తలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి.రూబెన్ జనసేన నాయకులు సిరిగిరి శ్రీను, బొందిలి కాశీరాం సింగ్, కె.వి.పి.ఎస్ నాయకులు రాజు, ప్రజా సంఘం నాయకులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐ సాంబశివయ్య కు ఘన స్వాగతం



అగ్ని న్యూస్, త్రిపురాంతకం: త్రిపురాంతకం ఎస్ఐ గా బాధ్యతలు చేపట్టిన సాంబ శివయ్య ను ఎర్రగొండపాలెం నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు, త్రిపురాంతకం ఉప సర్పంచ్ ఆళ్ల కృష్ణారెడ్డి తది తరులు ఘనంగా సత్కరించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ శాంతి భద్రతలు కాపాడేందుకు కృషి చేయాలని కోరారు.



# స్వామినాథన్ కమిటీ సిఫారసుల ప్రకారం మద్దతు ధరల చట్టాన్ని అమలు చేయాలి

అగ్ని న్యూస్,యర్రగొండపాలెం : స్వామినాథన్ కమిషన్ కమిటీ సిఫారసుల ప్రకారం అన్ని పంటలకు సీ2, 50 శాతం ప్రకారం మద్దతు ధరల చట్టాన్ని అమలు చేయాలని రైతు సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దేవండ్ల శ్రీనివాస్ డిమాండ్ చేశారు.బుధవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేరళ రాష్ట్రం అమలు చేస్తున్న రుణ విముక్తి చట్టాన్ని అమలు చేయాలన్నారు. రెండు లక్షల వరకు ప్రతి రైతుకు రుణమాఫీ చేయాలన్నారు. నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలన్నారు. కనీస వేతనం 26 వేల రూపాయలు అమలు చేయాలన్నారు. ఉపాధి హామీ పథకానికి కేంద్ర బడ్జెట్లో 2 లక్షల కోట్లు కేటాయించి రెండు వందల రోజులు పని కల్పించాలన్నారు. ఆహార భద్రత చట్టాన్ని ప్రతిష్ట పరచాలన్నారు. విశాఖ ఉక్కు ప్రైవేటుపరం చేసే విధానాన్ని రద్దు చేయాలన్నారు. కడప లో ఉక్కు ఫ్యాక్టరీ వెంటనే నిర్మించాలన్నారు. విద్యుత్ చట్టసవరణ బిల్లును ఉపసంహరించాలన్నారు. స్మార్ట్ మీటర్లను బిగించే విధానాన్ని ఉపసంహరించుకోవాలన్నారు పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టును సత్వరమే పూర్తి చేసి తాగునీరు సాఇునీరు వెంటనే అందించాలన్నారు. జగనన్న భూ హక్కుల చట్టాన్ని వెంటనే రద్దు చేయాలన్నారు. చుక్కల భూములను బంజర భూములను పేదలకు వెంటనే పట్టాలిచ్చి ఆదుకోవాలన్నారు. ఈ డిమాండ్ల సాధన కోసం 8వ తేదీన యర్రగొండపాలెం నియోజకవర్గ అన్ని మండలాల్లోనీ తహాశీల్దార్ కార్యాలయాల ముందు జరిగే ధర్నాలు జయప్రదం చేయాలని తెలిపారు ఈ సమావేశంలో రైతు సంఘం నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు టీసీహెచ్ చెన్నయ్య, విశ్వరూపాచారి, రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి బాణాల రామయ్య, రైతు సంఘం అధ్యక్షులు మన్నే సాంబశివరావు, తదితరులు పాల్గొన్నారు.




ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి

కేవలం 499/- మాత్రమే only soft copy

# టీడీపీ లో చేరిన 40 వైశ్య కుటుంబాలు



అగ్ని న్యూస్, గిద్దలూరు: గిద్దలూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి గట్టి ఎదురు దెబ్బ తగిలింది. ఆర్యవైశ్య సామాజిక వర్గానికి చెందిన 40 కుటుంబాల వారు బుధవారం టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి ముత్తుముల అశోక్ రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరిని మత్తుముల అశోక్ రెడ్డి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ముత్తుముల మాట్లాడుతూ భవిష్యత్తులో మరి కొంతమంది వైసీపీ ని వీడి టిడిపిలో చేరపోతున్నట్లు  తెలిపారు.

# వెలుగొండ కాలువ కరకట్టపై ఆక్రమణలు తొలగించిన తహసిల్దార్



అగ్ని న్యూస్, పెద్ద దోర్నాల :దోర్నాల నుంచి శ్రీశైలం వెళ్లే రహదారిలో ఉన్నశ్రీ పూలసుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు తీగలేరు కాలువ కరకట్ట పై కొందరు కబ్జాదారులు, రాళ్లు పాతుకొని, చుట్టూ కర్రలు కట్టుకొని ఆక్రమణ చేశారు, పెద్ద దోర్నాల తాసిల్దార్ వేణుగోపాలరావు ఆధ్వర్యంలో మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్ మీనా ఆదేశాల మేరకు శ్రీ పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్ట్ తీగలేరు కాలువ పైనున్న ఖాళీ స్థలాన్ని కొందరు ఆక్రమణదారులు దురాక్రమణ చేసిన నేపథ్యంలో తాసిల్దార్ వేణుగోపాలరావు నేతృత్వంలో హద్దు లుగా ఏర్పాటు చేసుకున్న కర్రలను, రాళ్లనుపెకలించి వేశారు, భవిష్యత్తులో ఇలాంటి కబ్జాలు పునరావృతమైతే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అక్కడ బోర్డు కూడా ఏర్పాటు చేశారు.తాసిల్దార్ వేణుగోపాలరావు తెలియజేశారు,ఈ కార్యక్రమంలోరెవిన్యూ సిబ్బంది వెలుదండ నాగేశ్వరరావు, మండల సర్వేయర్ శ్రీలత భాయ్, వీఆర్వో ఏడుకొండలు, వీఆర్ఏలు .తదితరులు పాల్గొన్నారు.



# వైసీపీని వీడి టిడిపిలో చేరిన 150 కుటుంబాలు

అగ్ని న్యూస్,త్రిపురాంతకం: మండలంలోని రాజుపాలెం గ్రామంలో వడ్డెర సామాజికవర్గానికి చెందిన 50 కుటుంబాలు వైసిపిని వీడి యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్ బాబు సమక్షంలో టిడిపిలో చేరారు. అలాగే గణపవరం గ్రామానికి చెందిన వంద కుటుంబాలు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. వారిని ఎరిక్షన్ బాబు,టిడిపి కండువాలు వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. వైసిపి ప్రభుత్వ విధానాలు నచ్చకనే తాము టిడిపిలో చేరినట్లు వారు తెలిపారు. తెలుగుదేశం పార్టీతోనే బీసీలు అభివృద్ధి చెందామని, వైసీపీ ప్రభుత్వంలో బీసీలకు అన్యాయం చేకూరిందని వారు తెలిపారు. ప్రతి కుటుంబానికి టిడిపి తరపున అండగా ఉంటామని గూడూరి ఎరిక్షన్ బాబు తెలిపారు. కార్యక్రమంలో త్రిపురాంతకం మండల టిడిపి నాయకులు, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీజేపీ విజయం కోసం కృషి చేద్దాం

నియోజకవర్గ బిజెపి నాయకుల ఆధ్వర్యంలో బిజెపి పార్టీ ఆఫీసులో సమావేశం నిర్వహించారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ విజయానికి తీసుకోవలసిన నిర్ణయాలు ,కమిటీ లు ఎలా పనిచేయాలి అని సన్నా రెడ్డి దయాకర్ రెడ్డి పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు పి వి శివా రెడ్డి,జిల్లా ఇంఛార్జి రవి శంకర్ ,జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ జే వి నారాయణ,జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు, గిద్దలూరు పట్టణ బీజేపీ అధ్యక్షులు అపిసెట్టి ఉదయ్ శంకర్, జిల్లా కార్య వర్గ సభ్యులు ముప్పూరీ శ్రీనివాసులు, జిల్లా ఓబిసి కార్య వర్గ సభ్యులు వీర చక్రం,నియోజకవర్గ కొ – కన్వీనర్ గుమ్మా రాముడు,రాష్ట్ర కిసాన్ మోర్చ కార్య వర్గ సభ్యులు పిడతల రమేష్ రెడ్డి, జిల్లా ఎస్సీ మోర్చ ప్రధాన కార్యదర్శి మట్టే మల్ల పుల్లయ్య, మొదలైన వారు పాల్గొన్నారు.









Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)